

సాక్షి
పల్నాడు
ఆదివారం । 15 । అక్టోబర్ । 2023



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 3800 క్యూసెక్కులు విడుదల చేశారు.



మల్లాది వేంకటేశ్వరునికి పూజలు

అమరావతి: మల్లాది క్షేత్రంలోని శ్రీ వటవృక్షాంతర్గత వేంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రత్యేకపూజలు, ఘనంగా శాంతి కళ్యాణం నిర్వహించారు.



జగత్ప్రసూతికగా శ్రీశారదాంబ

నరసరావుపేటఈస్ట్: శ్రీ శృంగేరి శంకర మఠంలోని శ్రీ శారదాంబ అమ్మవారి ఆలయంలో అమ్మవారు శనివారం జగత్ప్రసూతిక అలంకారంలో దర్శనమిచ్చారు.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

పల్నాడు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94906 19395 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పెదకూరపాడు	రూ. 565/-	నరసరావుపేట	రూ. 735/-
గురజాల	రూ. 920/-	వినుకొండ	రూ. 1,075/-
మాచెర్ల	రూ. 1,095/-	సత్తెనపల్లి	రూ. 950/-
చిలకలూరిపేట	రూ. 980/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

15-10-2023

న్యూస్‌రీల్

నేటి నుంచి దేవీ శరన్నవరాత్రోత్సవాలు



అమరావతి: అమరావతిలోని బాలచాముండిక సమేత అమరేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం నుంచి తొమ్మిది రోజుల పాటు శ్రీ దేవీ శరన్నవరాత్ర దసరా మహోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపినాథ శర్మ తెలిపారు. కార్యక్రమ వివరాలను ఆయన శనివారం వెల్లడించారు. ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుంచి ఏకాదశి వరకు బాలచాముండేశ్వరి, జ్వాలాముఖి అమ్మవార్లకు ప్రతి నిత్యం మూడు వేళల సహస్రకుంకుమార్చన, దేవీఖడ్గమాల, లలితా అష్టోత్తరనామార్చన, సప్తశతి పారాయణం, ప్రతి రోజూ చండీ హోమం నిర్వహిస్తామని తెలిపారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి తొమ్మిది అలంకారాలు చేస్తామన్నారు. ఉత్సవాలలో భాగంగా అక్టోబరు 22న స్వామివారికి చండీ కల్యాణం నిర్వహిస్తున్నామన్నారు. అంకురారోపణ, వాస్తుహోమం, పుణ్యాహవచనం, ధ్వజ పటారోహణ రాత్రి ఏడు గంటలకు చండీ కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అక్టోబరు 23వ తేదీ రాత్రి ఆరు గంటలకు పారువేట, ఎనిమిది గంటలకు శమీపూజ నిర్వహిస్తామన్నారు.

ఎండోమెంట్ ఈఓ జ్యోతి సస్పెన్షన్



యద్దనపూడి: నిధులు దుర్వినియోగం చేసినందుకు దేవదాయశాఖ ఈఓపై వేటు పడింది. పూనూరు యనమదల గ్రూపు దేవస్థానాల పూర్వపు ఈఓగా బాధ్యతలు నిర్వహించిన ఈఓ జ్యోతికుమారిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె ప్రస్తుతం కారంచేడు గ్రూపు దేవస్థానాల ఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి వివరాల మేరకు.. వగతంలో యద్దనపూడి మండలంలోని పూనూరు, యనమదల గ్రూపు ఈఓగా జ్యోతి కుమారి పనిచేసిన కాలంలో రూ.25 లక్షలకు పైగా నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రావటంతో ఆమెను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. భూముల కౌలు వసూళ్లలో నిర్లక్ష్యంగా ఉండటమే కాక వసూలైన నగదును సకాలంలో బ్యాంకులో జమ చేయకుండా బడ్జెట్‌కు మించి ఖర్చు చేసినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. ఈ మేరకు ఆమెపై విచారణ చేపట్టనున్నట్లు డీసీ తెలిపారు.

సుస్థిర నగరాల జాబితాలో గుంటూరు

నెహ్రూనగర్: సుస్థిర నగరాల జాబితాలో గుంటూరు, విజయవాడ నగరపాలక సంస్థలు చోటు దక్కించుకున్నాయి. యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(యూనిడో), స్వచ్ఛ భారత్ మిషన్, అర్బన్ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ సంయుక్తంగా ఢిల్లీలో రెండు రోజులపాటు ఇండియా ఫోరం సమావేశం నిర్వహించింది. ఇందులో భాగంగా వ్యర్థాల నిర్వహణ, వనరుల పునరుద్ధరణ, సామర్థ్యాన్ని పెంపొందించడం, ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతుల కల్పన వంటి కార్యక్రమాలు మరింతగా అమలు చేసే ప్రక్రియలో భాగంగా గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ నిధులతో ప్రాజెక్ట్ అమలు చేస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా సుస్థిర నగరాలుగా దేశంలోని భోపాల్, గుంటూరు, జైపూర్, మైసూర్, విజయవాడ నగరాలను ఎంపిక చేశారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 527.00 అడుగుల వద్ద ఉంది. కుడి కాలువకు 5,598, ఎడమ కాలువకు 5,948, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 26,950, ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 848.80 అడుగుల వద్ద ఉంది.

అబ్దుల్ కలాంను మార్గదర్శకంగా తీసుకోవాలి

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక విభాగం శాఖ మంత్రి ఆర్‌కె రోజా
- గుంటూరులో శిల్పారామం ప్రారంభం
- డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పురస్కారాలు అందజేత



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రోజా, చిత్రంలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే ముస్తఫా

గుంటూరురూరల్: డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకుని ఉజ్వల భవిష్యత్తు దిశగా కృషి చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక విభాగం శాఖ మంత్రి ఆర్‌కె రోజా పేర్కొన్నారు. శనివారం నగర శివారు ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్-2లో నూతనంగా నిర్మించిన శిల్పారామంను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ప్రత్యేక కార్యక్రమాల ద్వారా శిల్పారామంను ప్రారంభించామన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలను పురస్కరించుకుని ముందస్తుగా ఆయన పేరుతో పురస్కారాలను అందించాలని నిర్ణయించామన్నారు. ప్రతి జిల్లాలో శిల్పారామాల ఏర్పాటులో భాగంగా ఇప్పటికే 8 జిల్లాల్లో శిల్పారామాలను ఏర్పాటుచేశామన్నారు. గుంటూరులో రూ.4.56 కోట్లతో శిల్పారామం నిర్మించామన్నారు. ప్రముఖ నాదస్వర విద్వాంసుడు పద్మశ్రీ అవార్డు గ్రహీతలు షేక్ మహబూబ్‌సుభాని, షేక్ కాలేషాబిమహబూబ్‌లకు డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం పురస్కారాలను అందించి సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ప్రముఖ రచయిత కేంద్రసాహితీ పురస్కార గ్రహీత డీకె చదువుల బాబును పురస్కారం అందించి సన్మానించారు. ఈయన రచించిన రచనలు పాఠ్యపుస్తకాల్లో కూడా ప్రచురించారని తెలిపారు. ప్రముఖ గాయకుడు, గేయ రచయిత, నటుడు జాతీయ జెండా ప్రచారకర్త షేక్ మాబుసుభానికి పురస్కారాన్ని అందించి సన్మానించారు. ఈయన పింగళి వెంకయ్య కుటుంబానికి అత్యంత సన్నిహితుడని కొనియాడారు. పురస్కారాలు అందించిన గ్రహీతలు మాట్లాడుతూ ఈ విధంగా సన్మానించిన రాష్ట్ర ప్రభుత్వానికి శిల్పారామం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ గుంటూరులో ఆహ్లాదకర వాతావరణంలో శిల్పారామంను ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు. శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు మహమ్మద్ ముస్తాఫా, మద్దాళి గిరిధర్, ఎమ్మెల్సీ కల్పలత, సాంస్కృతిక విభాగం చైర్మన్ వంగపండు ఉష, మచిలీపట్నం పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ ముంతాజ్, డిప్యూటీ మేయర్ షేక్ సజిల తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎస్ఐ మెయిన్స్ రాత పరీక్షలు

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఐజీ, ఎస్పీలు



గుంటూరులోని ఓ పరీక్ష కేంద్రం వద్ద బారులు తీరిన ఎస్ఐ అభ్యర్థులు

నగరంపాలెం(గుంటూరువెస్ట్): గుంటూరు రేంజ్ పరిధిలో రెండు రోజులపాటు నిర్వహించే ఎస్ఐ మెయిన్స్ రాత పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. గుంటూరు జిల్లా పరిధిలో 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, 7,145 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లను జారీ చేసిన విషయం విదితమే. గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు ఉదయాన్నే టీజేపీఎస్ కళాశాల, ఏసీ కళాశాల, ఆర్‌వీఆర్/జేసీ కళాశాల, విజ్ఞాన్ నీరులా/డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఎస్పీలు కె.ఆరిఫ్‌హాఫీజ్ (గుంటూరు), వకుల్ జిందాల్ (బాపట్ల), వై.రవిశంకర్‌రెడ్డి (పల్నాడు), ఎస్ఐ అభ్యర్థుల ఎంపిక నోడల్ అధికారిణి, గుంటూరు ఏఎస్పీ (పరిపాలన) కె.సుప్రజ పలు కేంద్రాలను పరిశీలించారు. ఆయా పరీక్ష కేంద్రాలలో ఎంత మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారు, లోపలికి వచ్చే వేళల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు ఐజీ పలు సూచనలు చేశారు. అభ్యర్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలపై ఆరాతీశారు. బయోమెట్రిక్, ఫొటోగ్రాఫ్‌లను కూలంకుషంగా పరిశీలించారు. గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎస్ఐ అభ్యర్థుల మెయిన్స్ రాత పరీక్షలు ప్రారంభమైనట్లు చెప్పారు. జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి ఒక్కరిని బయోమెట్రిక్‌తో కూలంకుషంగా పరిశీలించి, తదుపరి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా ముందస్తు జాగ్రత్తలు, పహారా నిర్వహించడంతో తొలిరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఏఎస్పీలు నాచికేత్ షెల్కే (గుంటూరు తూర్పు), మహేష్ (బాపట్ల), ఎ.శ్రీనివాసరావు (క్రైం), డీఎస్పీలు ఉమామహేశ్వరరెడ్డి, బాలసుందరరావు, రేంజ్‌లోని పలువురు ఏఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, బీడీ బృందాలు బందోబస్తు నిర్వహించారు.

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ఠ ధర రూ.2,500, గరిష్ఠ ధర రూ.4,000, మోడల్ ధర రూ.3,300 వరకు పలికింది.



ఈవీఎం, వీవీ ప్యాట్స్ పరిశీలన



ఈవీఎం, వీవీ ప్యాట్స్ ఉంచిన స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్, జేసీ శ్యాంప్రసాద్

నరసరావుపేట: 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల కోసం స్థానిక మార్కెట్ యార్డులో ఉంచిన ఈవీఎం, వీవీ ప్యాట్స్‌లను కలెక్టర్ శివశంకర్ లోతేటి శనివారం పరిశీలించారు. 2024 ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల అధికారులు సామగ్రిని సన్నద్ధం చేయాలని ఆదేశించారు. ఈవీఎం, వీవీ ప్యాట్స్ అన్నీ సక్రమంగా, సరిపడా ఉన్నాయో లేదో గమనించాలన్నారు. జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ ఎంఆర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి, తహసీల్దార్ ఆర్‌వీ రమణానాయక్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్.ఏ.హనీఫ్ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి

రాజకీయపార్టీల నాయకులు తమ ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్ శంకరన్ హాలులో రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు, ఓటింగ్ ప్రాంతాలు, ఓటింగ్ జరిగే కేంద్రాలు, ఓటింగ్ కావలసిన సామగ్రి సరఫరా, ఓటింగ్ కేంద్రాలు మార్పులు, చేర్పులు తదితర వివరాలు ఏమైనా ఉన్న వెంటనే లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు. 2024 ఎన్నికలకు సంబంధించి ప్రిపరేషన్ ఎలా చేయాలో ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ వినియోగించే పద్ధతులను వివరించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి అవసరాలకే సాగర్ కుడికాలువ నీరు

నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా విడుదల చేసిన నీటిని తాగునీటి అవసరాలకే ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. సాగర్ పరివాహక ప్రాంతంలో తగినంత వర్షపాతం లేనందున ఇతర అవసరాలకు ఉపయోగించుకునే నీరు రిజర్వాయర్‌లో లేదన్నారు. అందువలన ఇప్పుడున్న నీటిని వచ్చే ఏడాది జూలై వరకు తాగునీటి అవసరాల మేరకే ఉపయోగించుకోవాలని కృష్ణా రివర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారన్నారు.



పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు!

CIRCLE SASTRA CENTRE
27-33-40, మొదటి అంతస్తు, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002,
ఫోన్ : 0866-2571633, 2571634, E-Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

1) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీమతి చింతక్రింది శ్రీదేవి, (A/C No. 21246011000018) ... బ్రాంచ్ ఆఫీస్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్, మంగళగిరి (212410), డిమాండ్ నోటీసు తేది. 04-08-2023 ప్రకారం తేది: 31-07-2023 (ఎన్‌పిఎ తేది) నాటికి బకాయి రూ.13,70,643.63 పై. ... + తేది.01-08-2023 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు.
లాంఛనాత్మక స్వాధీనతా తేది : 05-10-2023

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 30-11-2023, సాయంత్రం 4 గంటల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 01-12-2023 ఉ. 11.00 గంటల నుండి సా. 4.00 గంటల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
తేది.25.01.2016 నాటి సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.807/2016 ... శ్రీమతి చింతక్రింది శ్రీదేవి గారి పేరున గల ఆస్తి ...	రూ. 31.00 లక్షలు	రూ. 3.10 లక్షలు

2) ... (A/C No.4238008700001845) ... లాంఛనాత్మక స్వాధీనతా తేది : 23-08-2023

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 16-11-2023, సాయంత్రం 4 గంటల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 17-11-2023 ఉ. 11.00 గంటల నుండి సా. 4.00 గంటల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
... సేల్ డీడ్ నెం.233/1997, తేది.12.02.1997 ...	రూ. 94.00 లక్షలు	రూ. 9.40 లక్షలు

3) ... (A/C No.423800NC00001757) ... లాంఛనాత్మక స్వాధీనతా తేది : 17-03-2022

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 01-11-2023, సాయంత్రం 4 గంటల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 02-11-2023 ఉ. 11.00 గంటల నుండి సా. 4.00 గంటల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
... (డాక్యుమెంట్ నెం.7181/2017, తేది.30-11-2017) ...	రూ. 28.50 లక్షలు	రూ. 2.85 లక్షలు

4) ... (A/C No.423800JY00000105) ... లాంఛనాత్మక స్వాధీనతా తేది : 21-01-2023

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 16-11-2023, సాయంత్రం 4 గంటల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 17-11-2023 ఉ. 11.00 గంటల నుండి సా. 4.00 గంటల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
... (డాక్యుమెంట్ నెం. 397/2017, తేది.24-01-2017) ...	రూ. 8.00 లక్షలు	రూ. 0.80 లక్షలు

5) ... (A/C No.05706015004556 & 05706776001213) ... లాంఛనాత్మక స్వాధీనతా తేది : 16-09-2021

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 01-11-2023, సాయంత్రం 4 గంటల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 02-11-2023 ఉ. 11.00 గంటల నుండి సా. 4.00 గంటల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
... (డాక్యుమెంట్ నెం.14515/2006, తేది.11-10-2006) ...	రూ. 27.00 లక్షలు	రూ. 2.70 లక్షలు

6) ... (A/C No. 2110300001014) ... లాంఛనాత్మక స్వాధీనతా తేది : 06-06-2023.

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 30-11-2023, సాయంత్రం 4 గంటల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 01-12-2023 ఉ. 11.00 గంటల నుండి సా. 4.00 గంటల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
... సేల్ డీడ్ నెం. 434/2016, తేది.01.02.2016 ...	రూ. 26.50 లక్షలు	రూ. 2.65 లక్షలు

7) ... (A/C No.0195008700010359, 0195001L00000774) ... లాంఛనాత్మక స్వాధీనతా తేది : 23-09-2023

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 16-11-2023, సాయంత్రం 4 గంటల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 17-11-2023 ఉ. 11.00 గంటల నుండి సా. 4.00 గంటల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
... డాక్యుమెంట్ నెం.3248/1972, తేది.24.07.1972, 310/1973 ...	రూ. 190.00 లక్షలు	రూ. 19.00 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు:
1. ... 2. ... 3. ... 4. ... https://www.mstcecommerce.com ... 5. ... www.ibapi.in, www.tender.gov.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/cppublish/app ...

తేది : 13-10-2023
ప్రదేశం : విజయవాడ
SARFAESI చట్టం 2002 లోని రూల్ 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

వంద పడకల ఆస్పత్రికి స్థల పరిశీలన

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని ఎన్ఎస్‌పీ కాలనీలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి స్థలాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పరిశీలించారు. నాబార్డు అధికారులతో కలసి శనివారం స్థలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని చేపడతామని చెప్పారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. నాడు– నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రుల్లో మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పి & ఎస్ బ్రాంచి (07827), నరసరావుపేట, పల్నాడు జిల్లా

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా: శ్రీమతి కోనూరి సత్య జ్యోతి మరియు శ్రీమతి కోనూరి లక్ష్మీ ప్రసన్న కుమారి, ఫ్లాట్ నెం.403, వెంకటేశ్వర ప్లాజా, ...
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం : హౌసింగ్ లోన్ - అకౌంట్ నెం.31721456248
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.04-10-2023 నాటికి రూ.15,59,491/- ...
IV) డిమాండ్ నోటీసు తేది : 04-10-2023 ఎన్.పి.ఏ తేది: 28-09-2023
V) ఆస్తి వివరములు: ...

తేది : 13-10-2023
ప్రదేశం : నరసరావుపేట
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రోడ్డు ప్రమాదంలో మార్టూరు వాసి మృతి



యద్దనపూడి: బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిన వ్యక్తిపై లారీ దూసుకెళ్లడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన యద్దనపూడి మండలంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. బాపట్ల జిల్లా మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ చిరుకొండ వెంకటేశ్వరరావు మంగళగిరిలో తన వ్యక్తిగత పనుల్ని ముగించుకుని బైక్‌పై వస్తుండగా యద్దనపూడి మండలం తిమ్మాపురం హైవే జంక్షన్‌లో వాహనం అదుపు తప్పి కిందపడిపోయాడు. అదేమార్గంలో వెనుక నుంచి వస్తున్న లారీ అతడిపై నుంచి వెళ్లింది. దీంతో కొంతదూరం మేర ఈడ్చుకు పోయింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న హైవే పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకుని వారి అంబులెన్స్‌లో వెంకటేశ్వరరావును గుంటూరు సమగ్ర ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య బాలసరస్వతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

ఇద్దరికి కత్తిపోట్లు

నాదెండ్ల: సాతులూరులో యువకుల మధ్య శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఘర్షణలో ఇద్దరు కత్తిపోట్లకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాలు.. సాతులూరు సిండికేట్ బ్యాంక్ సమీపంలో అర్ధరాత్రి యువకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మన్నేపల్లి పవన్‌కుమార్, శివరాత్రి బాబుకు పాత కక్షలున్నాయి. ఈ నేపథ్యంలో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఘర్షణ నివారించేందుకు అడ్డుగా వెళ్లిన శివరాత్రి అంకమ్మ, మైలా నాగరాజుపై పవన్‌కుమార్ కత్తితో దాడికి తెగబడ్డాడు. దీంతో ఇద్దరుకి గాయాలు కావటంతో వారి కుటుంబ సభ్యులు నరసరావుపేట ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

నెమ్మదిగా నడిచిన రైళ్లు

చినగంజాం: సిగ్నల్ వ్యవస్థలో సాంకేతిక లోపం తలెత్తడంతో చినగంజాం రైల్వే స్టేషన్ పరిధిలో శనివారం రైళ్లు మూడు గంటల పాటు నెమ్మదిగా నడిచాయి. రైల్వే గేటు నంబర్ 229, 230, 231 నంబర్ల రైల్వే గేటుల మధ్య సిగ్నల్ వ్యవస్థలో సాంకేతిక లోపం చోటుచేసుకుంది. దీంతో శనివారం మధ్యాహ్నం 12 గంటలు నుంచి 3 గంటల వరకు పలు రైళ్లకు ఆయా గేట్‌మన్‌లు జెండాలు ఊపి రైళ్లను నెమ్మదిగా పంపించారు. దీంతో సుమారు 3 గంటలు పాటు ఈ లైనులో వెళ్లే రైళ్లు నెమ్మదిగా నడిచాయి.

రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఇద్దరు ఎంపిక



ఎంపికైన క్రీడాకారిణిలతో హెచ్ఎం మాధవీలత

సత్తెనపల్లి: రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈనెల 10న సత్తెనపల్లి మండలం గుడిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సబ్ జూనియర్ షూటింగ్ బాల్ సెలక్షన్స్‌లో పల్నాడు జిల్లా జట్టుకు సత్తెనపల్లి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ప్రవల్లిక, వర్షిని ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినులు ప్రవల్లిక, వర్షినిలు ఈనెల 18 నుంచి చిత్తూరు జిల్లా పీలేరులో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పల్నాడు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నారు. ప్రతిభ కనబరిచిన ఇద్దరి విద్యార్థులను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత, ఉపాధ్యాయినిలు సత్యవతి, మస్‌షద్‌బేగం, పీడీలు కాకుమాను సునీత, శివ గోవర్ధన ప్రత్యేకంగా అభినందించారు.

WALK IN INTERVIEW
TODAY
Required following Staff for Poll Survey & Strategy Management firm
1. Front Office Executive (F)
Graduate with computer knowledge
2. HR- Manager(F)
Graduate /PG with recruiting exp in multiple sources
3. Survey Officers
Digital & Manual (Male)
4. Designers
Exp. in Print and Electronic Segment (M/F)
5. Marketing Managers (Male)
Salaries will be best as per Industry
6. Senior Advisory Members
pulse
SURVEY & STRATEGY MANAGEMENT
WALK-IN-TODAY
Along with resume and recent photograph
Venue: WELCOME HOTEL (BY ITC), Vidyanagar, Ring Road, Main Road, Guntur. Timings: 10.00am to 5.00pm
email: pulsesurvey2@gmail.com

BFO 2023 BEST FESTIVAL OFFERS

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాలో 20 బ్రాంచెస్‌కి పైగా
ప్రపంచ స్థాయి టెక్నాలజీతో అత్యాధునిక పరికరాలతో నొప్పిలేని ఆధునిక దంత వైద్యం
సిరి డెంటల్
మీ చక్కని చిరునవ్వుకు.... సరైన చిరునామా.....
నొప్పిలేని దంతవైద్యం మా ప్రత్యేకత. ఫోన్ : 9966 78 20 31

గీతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
యాక్సిడెంట్ - ట్రామా & ప్రసూతి కేర్ సెంటర్
HDFC బ్యాంక్ దగ్గర, సత్తెనపల్లి. ఫోన్ : 94941 01929, 91777 31512
అన్ని రకముల ఆర్థో - జనరల్ సర్జరీ మరియు ప్రసూతి కేసులు
డా॥ YSR ఆరోగ్యశ్రీ, ESH ఇన్సూరెన్స్ ద్వారా ఉచితంగా చేయబడును.
డా॥ పి. మహేశ్వరరెడ్డి MBBS, FICA ఫిజిషియన్ & సర్జన్
డా॥ యస్. రాజమోహన్‌రెడ్డి ఎముకలు మరియు కీళ్ళ వైద్య నిపుణులు
డా॥ అనిత స్త్రీల వ్యాధులు & ప్రసూతి వైద్య నిపుణులు
డా॥ యస్. గీతాహసంతి ఎమర్జెన్సీ వైద్య నిపుణులు

NISSAN వారి దసరా సంబరాలు
నేడే బుక్ చేసుకోండి - తక్షణ డెలివరీ పొందండి.
నిస్సాన్ మాగ్నెట్ కారులో 20 KMPL* అధిక మైలేజ, 16" అల్లోయ్ వీల్స్, DRL* లైట్స్, ORVMS, 205 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్, 336లీ బూట్ స్పేస్, 360 డిగ్రీస్ కెమెరా, క్రూజ్ కంట్రోల్, రియర్ ఏ/సి, బై ప్రొజెక్టర్ LED హెడ్ లాంప్స్, స్టీరింగ్ మౌంటెడ్ ఆడియో కంట్రోల్, 2 ఎయిర్ బ్యాగ్స్, 8" టచ్‌స్క్రీన్, వెహికల్ డైనమిక్ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, హిల్ అసిస్టెంట్, రివర్స్ సెన్సార్, రియర్ వైపర్, టైర్ ప్రెషర్ మానిటర్, షార్క్ ఫిన్ యాంటినా, స్పోర్ట్స్ ఫ్రంట్ గ్రిల్, ఫ్రంట్ బంపర్ క్లాడింగ్, 4 పవర్ విండోస్, పవర్ స్టీరింగ్ వంటి సదుపాయాలు కలవు. ఆటోమెటిక్ వెర్షన్‌లో కూడా లభిస్తుంది.
అతి తక్కువ వడ్డీ రేటు 6.99%*
ఎక్స్ షోరూం ధర రూ. 5.99 లక్షలలో లభిస్తుంది
Benefits UPTO ₹97,000/-* (Includes Exchange Bonus)
ఎక్స్‌ఛేంజ్ బెనిఫిట్ ₹40,000/-* వరకు
• స్పాట్ ఫైనాన్స్ • స్పాట్ డెలివరీ
EXPRESS NISSAN
విజయవాడ 7669056305 ; గుంటూరు 7669056304

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website: www.shriramfinance.in
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) మానుకొండ నరసింహ సాంబిరెడ్డి, ... 2) యం. రమాదేవి, ... 3) యం. ఆంజనేయరెడ్డి, ... మాచర్ల టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522426	13-10-2016 / Rs. 3,00,00,000/-	29-09-2023 / రూ. 12,49,05,868/- ... Ag. No. MCRL1TF1506250002

తేది : 29-09-2023, ప్రదేశం : మాచర్ల
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్